తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :209 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 12 మంగళవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్

బెంగళూరు, నవంబర్ 11 తెలుగు వెలుగు

కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు.

వివరాలు 2లో

### ఇప్పడే ఢిల్లీకి వచ్చా..

## అప్పడే వణికి పోతే ఎలా

### అమృత్ టెండర్లపై కెటిఆర్ సెటైర్లు

న్యూఢిల్లీ,నవంబర్11తెలుగు వెలుగు



అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోగానే కేటీఆర్ 'ఎక్స్‌లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. 'ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. హైదరాబాద్‌లో అప్పుడే వణికిపోతే ఎలా?.. హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి'. అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి



### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

### మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి

### జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేవత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు



రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు.

వివరాలు 2లో

### తెలంగాణలో పోలీస్ శాఖ

## చురుకుగా ఉంది

### ప్రశ్నించే గొంతులను అణచివేస్తోంది

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

సూర్యాపేట,నవంబర్11తెలుగు వెలుగు



రాష్ట్రంలో సంవత్సర కాలంలోనే పరిస్థితులు అన్నీ తారుమారు అయ్యాయని, అభివృద్ధి ఆగిపోయి ప్రభుత్వ శాఖలు పడకేశాయని సూర్యాపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పోలీస్ శాఖ ఒక్కటే ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు పని చేస్తుందన్నారు. స్కూళ్లలో పిల్లలు చనిపోతున్నారని, దవాఖానల్లో మందులు అందుబాటులో లేక డాక్టర్లు బయట నుంచి తెచ్చి వైద్యం చేస్తున్నారన్నారు.

## ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

### పచ్చని పంటపొలాలు ధ్వంసం చేయడం దారుణం

### వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు



వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపు నిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.

### పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో

## 10శాతం రాయితీ

### ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటన

హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు



హైదరాబాద్ లోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ దారులకు ఆర్టీసి శుభవార్త తెలిపింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్ తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్ తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుంది. హైదరాబాద్ లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువగా వీకెండ్ లో సొంతూళ్లకు వెళ్తున్నారు.

వివరాలు 2లో

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు

న్యూఢిల్లీ,నవంబర్11తెలుగు వెలుగు





భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు.

వివరాలు 2లో

## సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం

### కావాలనే కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నాడు

### పాలమూరు రంగారెడ్డి పథకాన్ని 90శాతం పనులు కేసీఆర్ పూర్తి చేశారు

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 11తెలుగు వెలుగు



పాలమూరు జిల్లాను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారనడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ వందల కేసులు వేసినా కుట్రలను చేధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిదని చెప్పారు. కేవలం రూ.200 కోట్లు ఇస్తే ఎత్తిపోతల పథకంలో ఎలక్ట్రికల్ పనులు ముందుకు సాగుతాయన్నారు. పాలమూరు బిడ్డగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి కనీసం రూ.200 కోట్లు ఇచ్చే తీరిక లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 339 రోజులు గడుస్తున్నా పాలమూరు బిడ్డకు ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద అర్ధగంట సమీక్ష చేసే తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

## ఉల్లి మరింత ఘాటు

### కిలో రూ.70 నుంచి రూ.80

న్యూఢిల్లీ, నవంబర్ 11 తెలుగు వెలుగు

దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హెూల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

వివరాలు 2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి

# లక్ష్యం !

కాశ్మీర్‌ను రావణకాష్టంగా రగల్చడమే అక్కడి రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉంది. దానిని రగల్చడం ద్వారా చలి మంటలు కాచుకున్న అబ్దుల్లాలు, ముఫ్తీలు ఇప్పుడు 370 రద్దుతో దిక్కుతోచకుండా ఉన్నాయి. పాక్ తీవ్రవాదులకు వత్తాసు పలికేలా రాజకీయ పార్టీల చర్యలు ఉన్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కూడా మినహాయింపు కాదు. అడపాదడపా అది చి÷–చు పెడుతూనే ఉంటుంది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకో వాలని ఫరూక్ అబ్దుల్లా అంటారు. అలాగే పాక్‌తో చర్చలు జరపాలని కూడా ఆయన కోరుకుంటాడు. 370 ఆర్టికల్ ఎత్తేయాయలని సిఎం పీఠం అధిష్టించిన చిన్న అబ్దుల్లా పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు కాశ్మీర్ భూతల స్వర్గంగా ఉండాలి. అక్కడి హిందువులు ఊచకోతలకు గురవ్వాలి. మతమార్పిళ్లకు ఆజ్యం పోయాలి. ఇలా దాదాపుగా 70 ఏళ్ల అరాచకం సాగింది. మరోమారు దానినే కొనసాగించాలని ఈ పార్టీలు పట్టుబడుతున్నాయి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370 ఆర్టికల్ పునరుద్దరణ కోరుతూ యుద్ధవాతా వరణం సృష్టించారు ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ ఇంజనీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ పార్టీ ఏకైక ఎమ్మెల్యే ఖుర్షీద్ షేక్ ప్లకార్డు ప్రదర్శించి తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు పరస్పరం దాడి చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఐదేళ్ళక్రితం కేంద్రం తొలగించిన 370, 32 (ఏ)లను తిరిగి పునరుద్దరించాలంటూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బీజేపీ అడ్డుపడటంతో రచ్చ సాగింది. నేషనల్ కాన్ఫరెన్స్,కాంగ్రెస్ జాతి వ్యతిరేకశక్తులతో, ఉగ్రవాదులతో చేయికలిపారంటూ బిజెపి పార్టీ విమర్శలు చేయడం జరిగింది. నిజానికి ఇక్కడ జరుగుతున్నది ఇదే. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రత్యేక ప్రతిపత్తి అంశం ఘర్షణకూ, గందరగోళానికీ కారణాకి కాంగ్రెస్, నేషనల్ కానఫరెన్స్‌లు బాధ్యత వహించాలి. 370 ఆర్టికల్ ఉంటే ఇష్టారాజ్యంగా ఏలవచ్చన్నది ఈ రెండు పార్టీల వ్యూహం. గత 70 ఏళ్లలో ఇది రుజువయ్యింది. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడకుండా ఇప్పుడు తేనెతుట్టెను కదపడం మంచిది కాదు. ఇప్పటికైనా కాశ్మీర్‌లో రాజకీయ అధికారం అనుభవించిన పార్టీలు బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తించాలి. కేంద్రం కూడా పరిణామాలను చూసి జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. కంఠంలో ప్రాణం ఉండగా ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ పునరుద్దరణ జరగదని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇది పెట్టడం ద్వారా నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పెద్ద తప్పిదమే చేశారు. దానిని సరిదిద్దడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు దేశానికి మేలు చేశారు. అందుకే దాని ఊసెత్తడమే దేశద్రోహమని ఖచ్చితంగా బీజేపీ నేతలు, దేశ ప్రజలు ఆగరహిస్తున్నారు. మరోపక్క ప్రత్యేకప్రతిపత్తిని అభ్యర్థించడం ద్వారా ఎన్నికల ప్రచారంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా నేషనల్ కాన్ఫరెన్స్ అడుగులు వేసినట్టూ అయింది. ప్రత్యేకప్రతిపత్తి, ఇతర రాజ్యాంగబద్ధమైన హామీలు కల్పించే విషయంలో కొత్తగా ఎన్నికైన జమ్మూకశ్మీర్ ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు ఆరంభించాలని ఆ తీర్మానం కోరింది. అలనాటి 370 రద్దు నిర్ణయాన్ని తప్పుబట్టకుండా, ఇప్పుడు ఆ సంఖ్యను ప్రస్తావించ కుండా తీర్మానం చేయడం వల్ల ఏ ప్రయోజనమూ లేదని పీడీపీ వాదిస్తోంది. 370 ఆర్టికల్ ద్దు తరవాత ఐదేళ్ళుగా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికి వస్తున్నాయి. అయితే దీనిని వమ్ము చేయాలని పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు యత్నిస్తూనే ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టి అక్కడ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఉగ్రవాదులను ఏరివేసే చర్యలకు దిగడం మంచిది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమ్ము కాశ్మీర్‌కు

ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చడం ద్వారా నెహ్రూ అక్కడ అగ్గి రాశారు. ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడకుండా 370 గురించి మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35–ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఇది ప్రజల ఆకాంక్ష అన్నది విపక్ష పార్టీలు గుర్తించాలి. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుకోవడంలో అర్థం లేదు. అసలు ప్రత్యేక హోదాలన్న డిమాండ్లు లేకుండా చేయాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. అయినా పక్కలో బల్లెంలా పాక్ తన కుయుక్తులను ఆపడం లేదు. దీనిని నిలదీయాల్సిన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు అది పక్కన పెట్టి పాత 370 కోసం డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ది కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్లుగా తిరుగులేని అధికారం అనుభవించిన కాశ్మీర్ పార్టీలు,కాంగ్రెస్‌లు తమ విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అలాగే ప్రత్యేక హోదాను కాశ్మీర్‌కే కాకుండా దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలకు ఆమోదించరాదు. ఇది దేశ ఐక్యతను దెబ్బతీస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగించడం, ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందించడం ద్వారా కాశ్మీరీలు రాజకీయ పార్టీల కుయుక్తులకు దూరంగా ఉండాలి. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. దీనిని ఎవరూ కాదనలేరు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా రాబట్టాలి. ఇప్పుడు అందుకోసం పోరాడాలి. అపపుడే పాక్ కుయుక్తులను కట్టిపెట్టలం.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

## ఫార్మాసిటీతో
# వ్యవసాయానికి ఉరి

మొదటి పేజీ తరువాయి

రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఎఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. 'నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో
# 10శాతం రాయితీ

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నాం.' అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

# ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

## కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి

వికారాబాద్,నవంబర్11తెలుగు వెలుగు

జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ



దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.

# లారీ కింద ఇరుకున్న మహిళ

## గమనించి రక్షించిన మంత్రి బండి సంజయ్

కరీంనగర్,నవంబర్11తెలుగు వెలుగు



కేంద్రమంత్రి బండి సంజయ్ మానవత్వం చాటుకున్నారు. లారీ కింద ఇరుక్కున్న మహిళకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సాయం చేయడంతోపాటు.. వైద్య ఖర్చులు ఇస్తానని హామీనిచ్చారు.. అటుగా వెళ్తున్న బండి సంజయ్.. లారీ కింద చిక్కుకున్న మహిళను చూసి చలించిపోయారు. వెంటనే కాన్వాయ్ ను ఆపి.. అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు తెప్పించి మహిళను రక్షించారు. హుజురాబాద్ మండలం సింగపూర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. మానకొండూరు మండలం ఖిల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే మహిళ లారీ కింద చిక్కుకుంది.. కేకలు వేయడంతో హుజూరాబాద్ సమీపంలోని సింగాపూర్ శివారులో కొద్దిదూరం వెళ్లాక లారీని ఆపేశాడు డ్రైవర్.. అయితే.. లారీ టైర్ కింద జుట్టు ఇరుక్కోవడంతో ఆ మహిళ సాయం కోసం ఆర్తనాదాలు చేసింది.. ఈ క్రమంలో అటుగా ములుగు వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. మహిళను చూసి ఘటన స్థలం వద్ద ఆగారు.

## తెలంగాణలో పోలీస్ శాఖ
# చురుకుగా ఉంది

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కట్టించే శాఖ జాడలేదు కానీ కూలగొట్టే శాఖ మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. నల్లగొండలో సినిమా సెట్టింగ్ కన్నా అధ్వానంగా పత్తి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు ఫొటోలకు ఫోజు ఇచ్చారు. కానీ, నేటి వరకు కొనుగోలు జరగడం లేదు. వడ్లు, పత్తి కొనుగోలు చేయకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. వందల కోట్ల కుంభకోణం ఉందని, అది బయట పెడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో అధికారులపై ప్రజలు దాడి చేయడం ప్రభుత్వ పరిపాలన విధానానికి నిదర్శనమన్నారు. మోసపూరిత మాటలను ప్రజలు ప్రశ్నిస్తున్నారని వారిని భయపెట్టేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాను దిగజార్చారు. సోయ లేకుండా మాట్లాడుతూ మంత్రులు వారి నైజం బయట పెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని, మూసీ నీళ్లతో వాళ్ల నోర్లు బాగు చేసుకోవాలన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే
# రాజకీయాల నుంచి తప్పుకుంటా

మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిందని మోదీ ఆరోపించారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300–700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.

# ఉల్లి మరింత ఘాటు

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీఎం రేవంత్
# అవగాహనా రాహిత్యం

మొదటి పేజీ తరువాయి

వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ప్రాజెక్టుల పరిశీలన పేరుతో పర్యటన పెట్టుకున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ పంప్ హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీసం సమీక్ష చేయలేదని వెల్లడించారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని, మీది నిర్లక్ష్యమా.. కేసీఆర్‌ది నిర్లక్ష్యమా.. అని ప్రశ్నించారు. కేవలం 40 నుంచి 50 రోజులు పనిచేస్తే పాలమూరు ఎత్తిపోతల కింద నిర్మించిన రిజర్వాయర్లలో నీళ్లు నింపుకునే అవకాశం ఉందని, అయినా 11 నెలలుగా ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు మళ్లొచ్చే వానాకాలం వరకు సాగునీళ్లను కోల్పోయినట్లేనని చెప్పారు. గత 11 నెలల్లో సీఎం రేవంత్ 26 సార్లు ఢిల్లీకి, పలుమార్లు పక్క రాష్ట్రాలకు, మూడు సార్లు విదేశాలకు వెళ్లే తీరిక దొరికింది కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి చర్చించే సమయం లేదా అని ప్రశ్నించారు. మహరాష్ట్ర, కేరళ, యూపీ, ఝూర?ండ్ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తిరగడానికే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇక పాలన మీద, ప్రజల సమస్యల మీద స్పందించే సమయం ఎక్కడ ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఏం ఒరగబెట్టారని కాళ్లలో కట్టెలు పెట్టొద్దు, అభివృద్ధికి అడ్డుపడితే మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు అంటూ భారీ డైలాగులు కొడుతున్నారని మండిపడ్డారు.

## మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను
# గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా... మక్కువతో చదవాలి

-డాక్టర్ పడాల తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్.

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 11**



రాయికల్ పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని మక్కువతో చదివి ఉన్నతమైనటువంటి విద్యాభ్యాసం కొనసాగించాలని,ర్యాంకులే ప్రామాణికం కాదని నాణ్యమైన విద్య అవసరమని, జీవితకాలం ఉపయోగపడే విద్య అవసరమని,మంచి నైపుణ్యాలతో కూడిన విద్య కావాలని,దీనికి ఏకాగ్రతతో కూడిన చక్కటి సమయసారిణి అవసరమని పేర్కొన్నారు. మంచి నైపుణ్యము మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం మన పాఠశాలలో ఉన్నారని,వారి యొక్క సేవలను వినియోగించుకొని అత్యున్నత లక్ష్యాలు ఇప్పటినుంచి ఏర్పరచుకొని వాటిని చేరుకునే దిశగా విద్యార్థులు నిరంతరం కృషి సల్పాలని,నైపుణ్యాలు లేని విద్య కంటే వైఫల్యాలతో కూడిన విద్య మీ జీవితాన్ని మరింత దృఢంగా ఉంచుతూ, మీలోని అంతర్గత శక్తి సామర్థ్యాలు బయటకు వచ్చేలా చేస్తుందని అలాంటి విద్యను మన గురువులు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులను అనునిత్యం పూజించాలని,గౌరవించాలని, గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండాలని, మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులు ఈ సమాజానికి అవసరమని, సమాజానికి మనం భవిష్యత్తులో దిశా నిర్దేశం చేయాలని, అది మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికల్ నుండే ఆరంభం కావాలని,ఈ భూమి మీద పనికిరాని వస్తువంటూ ఏదీ లేదని,అలాగే పనికిరాని వ్యక్తి ఎవరు ఉండరని మిమ్మల్ని విద్యార్థి దశ నుండే సమాజం పూజించే దిశగా ఒక గొప్పనైన దైవత్వంతో కూడిన శిల్పంగా మలిచే నైపుణ్యం కలిగిన శిల్పులు మన పాఠశాల ఉపాధ్యాయులని పేర్కొన్నారు.చిన్న విషయాలకే, చిన్న లోపాలకి, చిన్న వైఫల్యాలకే కృంగిపోకూడదని,తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని,సంయమనంతో,సమన్వయంతో కూడిన ఆలోచనలు మిమ్మల్ని సన్మార్గంలో నడిపించి ఉన్నతమైన శిఖరాలను చేరుస్తాయని, అలాంటి ఆలోచనలు రేకెత్తించే ఉపాధ్యాయులకు మీరు ఎప్పుడు కృతజ్ఞతతో ఉండాలని వారు సూచించే సూచనలు అనుసరించాలని పాఠశాలకి గ్రామ మనకు మంచి పేరు తీసుకొచ్చి, రానున్న పరీక్షల్లో విజయ దుందుభి మోగించాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యను కొనసాగించాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పడాల తిరుపతిని పాఠశాల ప్రధానాచార్యులు రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పొన్నం రమేష్, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివానందం,పారిపెల్లి గంగాధర్,శ్రీకాంత్, సత్యనారాయణ, మల్లేశం, నాగరాజు మరియు తెలుగు భాషా పండితులు తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కు గా భావించాలి

-ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-సీఎం సహాయ నిది తో నిరుపేదలకు ఆర్థిక భరోసా.

-సీఎం సహాయ నిది చెక్కుల పంపిణీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి.

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 11:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిది చెక్కుల లబ్ధిదారులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సీఎం సహాయ నిది చెక్కులను పంపిణీ చేశారు.రాయికల్ మండలం102 మందికి రు.48,21,500 విలువైన చెక్కులు పంపిణీ చేశారు.సీఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ..ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు, ఆరోగ్య శ్రీ తో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు.ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కు గా భావించాలి.ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు సీ ఏం సహాయ నిది తోడ్పడుతుంది.ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తాను అని హామీ ఇచ్చారు.ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను.. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి:

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 11**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండలం దేవాజిగూడెం గ్రామానికి చెందిన సిద్ధం శ్రీహరి తన పేరిట ఉన్న భూమి తన ఆధీనంలో ఉండగా ఆన్ లైన్ లో ఇట్టి భూమిని తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండల కేంద్రానికి చెందిన బక్కయ్య తాను అయినం గ్రామ శివారులో కొనుగోలు చేసి రిజిస్టర్ అయిన భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన హివారే సాయికుమార్ నిరుపేద అయిన తనకు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉపాధి కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం బాబాసాగర్. గ్రామానికి చెందిన ఖోబ్రగడే గంతిదాస్ మండలంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన దుర్గం శాంత తాను కాగజ్ నగర్ లోని ఈ ఎస్ ఐ ఆసుపత్రిలో గత 10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సుగా పని చేశానని, తనను ఆకారణంగా తొలగించినందున తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బి. గోపాల్ తనకు పెండింగ్ వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన కావుడే భీమయ్య తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వేలో అధికారులు సమన్వయంతో పని చేసి సర్వే ప్రక్రియకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్ .నవంబర్ 11.**

విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించవలసిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే తమ శాఖ అధికారులు, ఉద్యోగులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాయికల్ ఏఈ (ఆపరేషన్) తుమ్మ నవీన్ తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు,అయోధ్య గ్రామాలలో రైతులతో కలిసి పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తుందని, భద్రత చర్యల్లో నిర్లక్ష్యం అవగాహన లోపంతోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం,నాసిరకమైన పరికరాలు వాడటం, రైతులు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.కొత్త వ్యవసాయ బోర్లు అమర్చడానికి అవసరమైన విద్యుత్ సరఫరా ఏర్పాట్లను సంబంధించి అంచనా వివరాలను పరికరాల జాబితాను రైతులకు అందించారు.రైతుల కోసం తెలుగులో డిమాండ్ నోటీసులు అంచనా సామాగ్రి జాబితా అందుబాటులో ఉంచారు. కొత్త ఏజీఎల్ దరఖాస్తు కోసం డిమాండ్ నోటీసులు అంచనా వ్యయ వివరాలు పూర్తిగా తెలుగులో అందించడం ద్వారా రైతులు తమ అవసరాలను సులువుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు చేపట్టిన పొలం బాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని పేర్కొన్నారు.వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంభాలను మారుస్తున్నామని, ట్రాన్స్ఫార్మర్ల వద్ద సమస్యలుంటే పరిష్కరిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో వీరాపూర్ లైన్మెన్ గంగారెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్లు,విద్యుత్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




# న్యాక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టుశిక్షణ: బ్యాచ్ వారీగా గ్రామాల్లో శిక్షణ తరగతులు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 11**

రెబ్బెన: భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి, కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో న్యాక్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం అని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్ర అన్నారు. భవన నిర్మాణ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యుల్లోని మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నాం, గ్రామాల్లోని నిరుద్యోగ మహిళలు, యువతులు స్వయం ఉపాధి రంగంలో రాణించాలనే లక్ష్యంతో అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోంది. కార్మిక కుటుంబాల్లోని మహిళలకు న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందిస్తున్నారు. కార్మికశాఖ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ పొందాలంటె లేబర్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిషియన్, తాపిమేస్త్రీ, ప్లంబింగ్ వంటి పనులు చేసే కార్మికులకు ఇప్పటికే లేబర్ గుర్తింపు కార్డులు జారీచేసింది. శిక్షణ పొందాలంటే తప్పనిసరిగా లేబర్ కార్డులో పేరు నమోదై ఉండాలి. ఈ నిబంధన కారణంగా గ్రామాల్లో చాలామంది ఉత్సాహం ఉన్నా కార్డు లేక శిక్షణకు దూరమవుతున్నారు. లేబర్ కార్డ్ ఉన్న కార్మికుడి భార్య, కూతురు వృత్తి నైపుణ్య శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లేబర్ కార్డులో పేరుండి 18 నుంచి 45 ఏళ్ల లోపు శిక్షణకు అర్హులు అని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. కుట్టు శిక్షణపై ఆసక్తి ఉన్న వారికి దరఖాస్తుల ఆధారంగా గ్రామాల్లో బ్యాచ్ల వారీగా శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. 90 రోజుల కాల పరిమితితో రెబ్బెన మండలం నంబాలలో ఆగస్టు 16 న 23 మందితో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. మూడు నెలల పాటు నిపుణులతోశిక్షణ అందించారు. అవసరమైన మెలకువలు నేర్పిస్తూ కుట్టుపై నైపుణ్యత సాధించేలా కృషి చేశారు. శిక్షణ పొందిన మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుంది. అనంతరం వారికి పరీక్షలు నిర్వహించారు. అర్హత సాధించిన వారికి సుమారు రూ.10 వేల విలువైన మిషన్ తో పాటు కిట్ ఉచితంగా పంపిణీ చేశారు. త్వరలో సర్టిఫికెట్లు అందించనున్నారు అని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్ర తెలిపారు.



### జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో

# న్యాయ అవగాహనా సదస్సు

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు సెయింట్ ఆంథోనీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల, సంగారెడ్డి , సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరు నెలల నుంచి జీతాలు రావడం లేదని ఎంపీడీవో ఆఫీస్ ముందు చెత్త ట్రాక్టర్‌తో నిరసన

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 11**

బెజ్జూర్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులు ఆరు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో, ఎంపీడీవో ఆఫీస్ ముందు చెత్తతో నిండిన ట్రాక్టర్‌ను ఉంచి నిరసన తెలిపారు. కుటుంబాలు గడవక అల్లాడుతున్నాం అని, అప్పులు చేసి కుటుంబాలను పోషించవలసి వస్తుంది అని ఆవేదన వ్యక్తపరిచారు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడితే వచ్చేది అరకొర జీతమే, అదికూడా సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నాం అని ఆవేదన వ్యక్తపరిచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాక్టర్ పై ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డులకు తరలిస్తాం, అదేవిధంగా మురికి కాలువలు, పాఠశాలలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తాం అని తెలిపారు. రెండు నెలల జీతాలు వచ్చినా ప్రత్యేక అధికారి లేక దసరా, దీపావళి పండుగలకు కూడా జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



### శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారికి

# నివాళులు అర్పించిన

**వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు..**

**పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

**తెలుగువెలుగు ఖమ్మం నవంబర్ 11**

ఖమ్మం నగరంలోని ముస్తాఫానగర్ లో ఖమ్మం మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ లో స్వర్గీయ శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి సేవలను కోనియాడారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మేజర్ పూనకోల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు...



# దశదినకర్మలో పాల్గొన్న

**గిడ్డంగుల శాఖ చైర్మన్ తదితరులు**

**తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 11**

మలీదు జగన్ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తో కలిసి పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి గ్రామంలో మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్మోహన్ రావు(జగన్) గారి దశ దిన కర్మ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,, అనంతరం సంతాప సభలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధాకిషోర్,నల్లమల వెంకటేశ్వర రావు,మేజర్ పూనకోల్లు నీరజ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



# సమగ్ర కులగణనతోనే బీసీలకు న్యాయం

**- కుల గణన సర్వే చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- మంత్రి కొండా సురేఖమ్మను మర్యాదపూర్వకంగా కలిసి**

**హార్షం వ్యక్తం చేసిన వేముల మహేందర్ గౌడ్**

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 11)**

సమగ్ర కుల గణనతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వే చేపడుతుందని, దీంతో బీసీ కులస్తుల లెక్కలను తేల్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్న సందర్భంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ సోమవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖమ్మను వరంగల్ లోని ఓ సిటీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందించి..బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున ఆయన హార్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి బీసీలకు రిజర్వేషన్లు లేని కారణంగా అణచివేతకు గురయ్యారని,అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల లెక్కలను తేల్చి వారికి రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్యా, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లను కల్పించడానికి సదుద్దేశంతో సమగ్ర కుల గణన చేస్తుంటే..బీఆర్ఎస్, బిజెపి పార్టీలు కులగననను వ్యతిరేకిస్తున్నాయని, కుల గణనను వ్యతిరేకిస్తున్న పార్టీలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతామని ఆయన హెచ్చరించారు.



### ఎమ్మెల్యేపై అభిమానం చాటిన

# గురుకుల విద్యార్థులు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లోని జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. తిమ్మాపూర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని ఎమ్మెల్యే తీర్చడమే వారి అభిమానానికి కారణం. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పించడంతో ఎమ్మెల్యే సర్ అనే ఆంగ్ల అక్షరాల మాదిరిగా విద్యార్థులు ఏకరూపు దుస్తువులతో కూర్చొని తమ అభిమానాన్ని అక్షరాల రూపంలో చాటుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ గురుకుల పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. తొలిసారిగా పాఠశాలను సందర్శించినప్పుడు దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని తీర్చారు. పాఠశాల ఆవరణలో పాడుబడ్డ బావిని పూడ్చివేయించారు. పాఠశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు,ముళ్ల చెట్లను తొలగించారు.మొరం పోయించి రోడ్డు బాగు చేయించారు. పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఇటీవల గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపడంతో పాటు పాఠశాలకు అదనపు వసతులు సమకూర్చారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**(సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణమాట్లాడుతూసంగారెడ్డి మున్సిపల్ 3వ వార్డ్ కౌన్సెలర్ మునురు విషణువర్ధన్ గారి ఆధ్వర్యంలోసంగారెడ్డి పట్టణంలో లోని 3వ వార్డ్ హనుమాన్ నగర్ కింది బజార్ కాలనీ లో లిసంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 150 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని మా హాస్పిటల్ కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తాము... కార్యక్రమంలో డా రఫి, 3వ వార్డ్ కౌంస్లర్ మున్నూరు విష్ణువర్ధన్ బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ వెల్నెస్ హాస్పిటల్ మర్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ ,నర్సింహారాజు ,సోనైయిల శ్రీకాంత్ , తల్లపల్లి శ్రీను , సురేష్ ,వేణు మరియు హాస్పిటల్ సిబ్బంది మార్కెటింగ్ ఎస్క్యూటివ్ ధర్మ నాయక్ , బిందు , అతిర , అనిష్ , రాములు తదితరులు పాల్గొన్నారు






### ఎమ్ డి ఆర్ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిత్యావసర కిట్ల పంపిణీ.

**తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి**

పేదలకు కిట్లను అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజుపేద, మధ్యతరగతి, వృద్ధులు, విదవలు, ఇంటికి ఎలాంటి పెద్ద దిక్కు లేకుండా ఉంటున్న ప్రజలు ఆకలితో అల్లాడకుండా చూడాలనే గొప్ప ఉద్దేశంతో చఎమ్ డి ఆర్ ఫౌండేషన్ ప్రతి నెలా నిత్యావసర సరుకుల కిట్లను అందిస్తోంది. ఇందులో భాగంగా పేదలకు ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు తన చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కూలీ నాలీ చేసుకొని బతికే పేదలకు నిత్యావసర సరుకుల ఖర్చు భారం తగ్గించేలా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా ఈ పంపిణీ సజావుగా కొనసాగుతోంది. ప్రతి నెలా ఇలా సరుకులు ఇవ్వడం వల్ల తమకు గొప్ప ఊరట దక్కుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.














# జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

**కొడిమ్యాల:నవంబర్11(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు అధ్యాపకులతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడని,భారత తొలి విద్యాశాఖ మంత్రిగా అన్ని వర్గాల వారికి నాణ్యమైన,సమాన విద్యను అందించుటకు కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి, అధ్యాపకులు జైపాల్ రెడ్డి,ప్రమోద్ కుమార్,బాలకృష్ణారెడ్డి,జయశీల, అనిల్ కుమార్,భాస్కర్, ప్రవీణ్ కుమార్, దీక్షిత, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కూసుమంచి నవంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి**

దివంగత ఇందిరా కాంగ్రెసు పార్టీఎమ్మెల్యే పొట్ట పెంజర హుస్సేనయ గారి సతీమణి పొట్ట పెంజర ముత్తమ్మ గారి భౌతిక గాఖాయా నీ సందర్శించి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు డివిజన్ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ నేలకొండపల్లి మండల పరిధిలోని బోదల బండ గ్రామంలో నేడు దివంగత పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పొట్ట పెంజర ఉసేనయ్య గారి సతీమణి పొట్ట పెంజర ముత్తమ్మ గారు నేడు అకాల మరణం చెందడం జరిగింది ఈ అకాల మరణం చెందిన ఉత్తమ గారి భౌతికకాయాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఆనాడు పాలేరు నియోజకవర్గంలో 1978లోలో పొట్ట పెంజర హుస్సేన్ అయ్య గారు పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా పోటీ చేసి ఇందిరా కాంగ్రెస్ తరపున ఘన విజయం సాధించటం జరిగింది ఆనాడు జరిగిన ఎన్నికల్లో పొట్ట పెంజర హుస్సేన్ అయ్య గారి ప్రత్యర్థి అయిన జనతా పార్టీ అభ్యర్థి కోట గురుమూర్తి గారి పై ఇందిరా కాంగ్రెస్ తరపున గెలవడం జరిగినది దివంగత మాజీ శాసనసభ్యులు పొట్ట పెంజర ఉసేన్నయ్య సతీమణి పొట్ట పెంగర ముత్తమ్మ గారికి దాదాపు 80 సంవత్సరాలు వయసు కలిగి ఉన్నారు పొట్ట పెంజర ముత్తమ్మ గార్ల దంపతులకు నలుగురు కొడుకులు ఇద్దరు కుమార్తెలు కలరు హుస్సేనయ్య గారి ముత్తమ్మ గారి కుటుంబానికి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీఎస్ తరపున సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నాం హుస్సేన్ అయ్యగారి సతీమణి ముత్తమ్మ గారి భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా నాయకులు జమలయ్య మాదిగ గారు పొట్ట పెంజర రామదాసు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పెంజర బాలస్వామి మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ వెంకన్న మాదిగ జిల్లా మాదిగ ఉద్యోగ సమైక్య నాయకులు కృష్ణ మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల కార్యదర్శి మాదాసు వెంకన్న మాదిగ గ్రామ నాయకులు పొట్ట పెంజర మోహన్ రావు మాదిగ పొట్ట పెంజర సత్యం మాదిగ బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు



# లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- దేవి దాస్ మహారాజ్**

**తెలుగు వెలుగు నాగల గిద్ద ప్రతినిధి నవంబర్ 11**

నాగల్ గిద్ద మండలంలోని ఇరాక్ పల్లి మేఘతాండ గ్రామపంచాయతీ పరిధిలో గుంపా దగ్గర దేవిదాస్ మహారాజ్ గత ఐదు సంవత్సరాల నుండి కరోనా మహమ్మరి నుండి ప్రజలను రక్షించాలని అమ్మవారికి మొక్కులు మొక్కి ప్రతి శ్రావణ మాసంలో నెల రోజులు పాటు నెయ్యితో హెూమం కార్యక్రమం నిర్వహిస్తానని మాట ఇచ్చి అదే విధంగా కార్తీక మాసంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం మరియు ఆకాష్ దీపం వెలిగిస్తానని అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్నానని కావున ఈ కార్యక్రమాన్ని భక్తులు తేదీ 14 గురువారం నాడు సాయంత్రం మూడు గంటల నుండి ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి అందరూ వచ్చి విజయవంతం చేయాలని పత్రిక ప్రకటనలో తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సుధాకర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన

## జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో

## ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్ నవంబర్ 11.**

సోమవారం రోజున జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డ్ , రవీంద్రనాథ్ ఠాగూర్ ,కాలని లో మరియు సారంగాపూర్ మండలంలోని లక్మిదేవిపల్లి మరియు రాయికల్ మండలములోని ఆలూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే ప్రశ్నపత్రాన్ని వివరాలను నమోదు చేశారు . అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీవో మధు సుధన్, డిఆర్డిఓ , రఘు వరుణ్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# రైతు పాదయాత్రను విజయవంతం చేయండి

## -జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత పిలుపు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 11**

రాయికల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్,బర్కం మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి విచ్చేసిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ...అబద్ధపు హామీలతో రైతులను మోసం చేసి,గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరశిస్తూ రైతులకు బాసటగా నిలువటానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో 'రైతు పాదయాత్ర'లో రైతులకు మద్దతుగా హరీష్ రావు వస్తున్నందున అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు, మహిళలకు,ప్రజాప్రతినిధులకు సూచించారు.




# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

## మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకొని ఆరు గ్యారెంటీలను అమలు కొరకు ప్రభుత్వం పై వత్తిడి తేవాలని మాజీ జడ్పీ కోఆప్షన్స్ సభ్యులు మన్సూర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీని, స్థానిక ఎమ్మెల్యేను వ్యక్తిగత దుషన చేయడాన్ని ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాం అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చి 11 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గులేకుండా ఎదురుదాడికి దిగుతున్నారని ఆయన విమర్శించారు. కొల్చారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షకు రైతుల నుండి విశేష ఆదరణ లభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడికి పోతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే విమర్శించడం మానుకుని చేస్తున్న అభివృద్ధికి కలిసి రావాలని మాజీ మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ అన్నారు.



# వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం

# సరైన పద్ధతి కాదు

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 11**




తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ జీవో ను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేయడం తగదు వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు డివిజన్ ఇంచార్జ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవో అమలు నీరు గారుస్తూ అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ కాలంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు డివిజన్ ఇంచార్జ వంగూరి ఆనంద్ రావు మాదిగ స్పష్టం చేసినారు ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడటం జరిగినది ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు భారతదేశంలోని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రాష్ట్రాల జనాభా అవసరాల నిమిత్తం వర్గీకరణ జీవోను తక్షణమే అమలు చేసుకోవచ్చని ఒక స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ నేటి వరకు కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయాన్ని జీవో అమలును ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఇది కేవలం మాలలకు ఉద్యోగ అవకాశాలను కలగజేయటానికి మాత్రమే ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పక్షపాత ద్వారణి తో మాదిగలను మోసం చేస్తూ 30 సంవత్సరాల ఉద్యమ పోరాట పటిమను వంచిస్తూ నేడు మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతూ మాదిగలను అదో పాతాళానికి తొక్కుతూ ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్న సందర్భం రాష్ట్రంలో తన పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో స్పష్టంగా తేటతెల్లమవుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ జీవోను అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉంటుందని ఎంతో గొప్పగా అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి కనీసం జీవో అమలు కోసం ఎందుకు చర్యలు చేపట్టటం లేదని కమిషన్ల పేరుతో వన్ మాన్ కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్నాడే తప్ప మాదిగలకు మాదిగ ఒప్పుకులాలకు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో ఎలాంటి మేలు చేసే పరిస్థితులను కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు ఈ గ్రామసభలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కనకం జనార్దన్ మాదిగ నరేంద్ర మాదిగ సుదర్శన్ మాదిగ బత్తిని ఆనందరావు మాదిగ పూరెల్లి రాములు మాదిగ పూరెళ్ళి రాజశేఖర్ మాదిగ లక్ష్మణ్ మాదిగ చెరుకుపల్లి లక్ష్మయ్య మాదిగ చెరుకుపల్లి రాములు మాదిగ కోటమర్తి గురుమూర్తి సిహెచ్ నాగయ్య మాదిగ సిహెచ్ సురేష్ మాదిగ పి వీరయ్య మాదిగ ఏ రాంబాబు మాదిగ సిహెచ్ ఉప్పయ్య మాదిగ లచ్చయ్య మాదిగ పి వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా శంకర్పల్లి వాసి.

**శంకర్పల్లి మున్సిపాలిటీ సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు**

తెలంగాణ గవర్నమెంట్ టీ జి పి ఎస్ సి నిర్వహించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరీక్షలో ఎంపిక కాబడి,ఈరోజు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హైదరాబాదులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్రాన్స్పోర్ట్ భవన్ లో ఏ ఎం వి ఐ నియామక పత్రాన్ని అందుకున్న శంకర్పల్లి, హనుమాన్ నగర్ కి చెందిన మాల బాలయ్య కుమారుడు మాల కిరణ్ కుమార్ కు తల్లిదండ్రులు మాల బాలయ్య,విజయలలిత, కుటుంబ సభ్యులు రమ్య, శ్రీధర్ బంధుమిత్రులు పెంటయ్య,శంకరయ్య, మర్పల్లి అశోక్,నర్సింలు, రాములు,శంకర్పల్లి మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్,స్నేహితులు మరియు కాలనీవాసులు అభినందనలు తెలపడం జరిగింది. గత నెలలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియామకమై మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ, మళ్లీ నెల రోజుల వ్యవధిలోనే అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా మరో ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తపరుస్తూ,తన బిడ్డ పట్టుదలకు,శ్రమకు, వినయ,విధేయతలకు ఎంతగానో గర్వపడుతూ బంధుమిత్రులతో వారి సంతోషాన్ని పంచుకోవడం జరిగింది.






# ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు : సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు...

## అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయని అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచేలా సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు . ప్రజల కష్టాలు, అవసరాల పై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు . అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి పి ఓ సాయిబాబా , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# పరామర్శ

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిది- సదశివపేట)**

నాడు మెలిగిరిపేట టిఆర్ఎస్ కార్యకర్త మైలారం గోవింద్ రెడ్డి అనారోగ్యంతో హాస్పిటల్లో మరణించడం జరిగింది. ఈరోజు గౌరవ శాసనసభ్యులు చింత ప్రభాకర్ అన్నగారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. గోవింద్ రెడ్డి తనయుడు సుభాన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సంగారెడ్డి ,గోపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి లను అడిగి బాగోగులు తెలుసుకున్నారు. వారిని పరామర్శించిన సందర్భంలో మండల నాయకులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త గొల్ల ఆంజనేయులు ఏఎంసి డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి ,సుధీర్ రెడ్డి మద్దికుంట సర్పంచ్ అరిపుద్దీన్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,సర్పంచ్ మంజుల హనుమంత్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ నాగిరెడ్డి ,లక్ష్మారెడ్డి ,ఉప సర్పంచ్ రమేష్ కార్యకర్తలు వీరారెడ్డి, వెంకటరెడ్డి ,అశోక్ ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ముబారక్ పూర్(బి) గ్రామంలో బంగారు మైసమ్మ జాతర.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి -సదాశివపేట )**

సదాశివపేట మండలంలోని ముబారక్( బి )గ్రామంలో వెలసిన బంగారు మైసమ్మ జాతర గత 17 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరకు చుట్టుపక్కల 5 గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మహిళలు అధిక సంఖ్యలో బోనాల సమర్పించడం జరుగుతుంది. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులను చెల్లించుకుంటారు. అమ్మ వారి ఆశీస్సులు తమపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామల%శీ%గా ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ జాతర 17 సంవత్సరాల నుండి హైదరాబాదు వాస్తవ్యులు ఆధ్వర్యంలో జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.





# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు

నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే

చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే

జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది

పత్రిక ఎడిటర్లే

మండల ఉపాధ్యక్షులు ఆర్, నాగేష్.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు**

**శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్‌లు ప్రవేశపెట్టింది అని శివంపేట మండల పత్రిక విలేకరుల సంఘం ఉపాధ్యక్షులు రాజిపేట నాగేష అన్నారు. పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడిటేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారని ఆరోపించారు. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే పాత్రికేయులుపై తీసుకుంటామని కొందరు అధికారులు, సీనియర్ పత్రిక విలేకరులు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్‌కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న అధికారులు, పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాదనలేం. అయితే ఎవరో కొందరు సూడో జర్నలిస్టులు చేసే అన్కైతిక వ్యవహారాలతో మొత్తం పాత్రికేయ వృత్తినే కించపర్చడం, కట్టడి చేయాలని చూడటం పాత్రికేయ వృత్తికి గొడ్డలిపెట్టువంటిదే. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే చర్యలే. అయితే ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రిడిటేషన్ ఉంటే నిజమైన జర్నలిస్టు అని ఎవరైనా చెప్పగలరా? అక్రిడిటేషన్ ఉంటే ఎలాంటి న్కెతిక విలువలు లేకుండా పాత్రికేయ వృత్తిలో కొనసాగవచ్చా? అక్రిడిటేషన్ ఉంటే హెల్మెట్ లేకున్నా వాహనాన్ని నడప వచా అలా ప్రయాణించే సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడితే గాయాలు కావా? రక్తం కారదా? అక్రిడిటేషన్ ఉంటే ప్రభుత్వాలు,నేతల మీద దుష్ప్రచారాలు చేయవచ్చా? అక్రిడిటేషన్ ఉన్నవారు రాసేదంతా నిజమేనా? ఇలా అనేక ప్రశ్నలకు నేటి పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలి. అలా చెప్పినప్పుడే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని లేకుంటే నకిలీ అని ప్రకటించే హక్కు ఉంటుంది. లేదంటే పాలకుల మెప్పుకోసమే లేక తమకు కొరకరానివారిని అంతమొందించడానికి చేస్తున్న ప్రయత్నంగా మాత్రమే చూడాల్సి ఉంటుంది.ఇదంతా ఒక ఎత్తయితే ఓ పత్రికనో లేక యూట్యూబ్‌నో లేక వెబ్‌సైట్‌నో నిర్వహించాలంటే కొన్ని అనుమతులు ఉంటాయి. అవేమీ క్లిష్టమైనవేమీ కావు. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పత్రికా రంగానికి అమితమైన స్వేచ్ఛ ఉన్నది. అయితే స్వేచ్ఛ పేరిట అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడానికి దానికి సంబంధించిన చట్టాలున్నాయి. అంతే తప్ప ఎవరో ఒకరిని ఇరుకున పెట్టడానికో, అంతమొందించడానికో మొత్తం పాత్రికేయ వృత్తినే కట్టడి చేసే హక్కు అటు పాలకులు ఇటు అధికారులకు లేదు. అలా ఉందని భావించాలని చూస్తే అంతకన్నా మూర?త్వం, అవివేకం మరొకటి ఉండదు. ప్రతి వ్యవస్థలో మంచీ చెడు ఉన్నట్లు పాత్రికేయంలో కూడా మంచీ చెడు ఉన్నాయి. ఆ విషయాన్ని మరిచి అక్రిడిటేషన్లు అనే రాయితీల కార్డును ఉపయోగించి మొత్తం పాత్రికేయ వృత్తినే గుప్పిట్లో ఉంచుకుంటామనుకోవడం అప్రజాస్వామికమే. ఈ వ్యవహారాన్ని ఏ పాత్రికేయుడు, ఏ పజాస్వామ్యవాదులు హర్షించరు. ఈ విషయాన్ని గుర్తెరగాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నదిఅని శివంపేట మండలపత్రిక విలేకరుల సంఘం ఉపాధ్యక్షులు రాజిపేట నాగేష్ ముదిరాజ్ అన్నారు.



## దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

గుమ్మడిదల పోలీస్ స్టేషన్:క్రైమ్ నంబర్: 189/2024, %ఖ/ం: 331(3), 305 దీఛీ% కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. గుమ్మడిదల గ్రామంలో చిమ్ముల రవీందర్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి గారి ఇంట్లో తేది :03.11.2024 నాడు అందజ 12.30 గంటలకు ఇంటికి తాళం వేసి గుమ్మడిదల గ్రామం లోనే వారి బందువుల వద్ద పూజ కు వెళ్ళి అందాజ మద్యానం 03.00 గంటలకు ఇంటికి తిరిగి రాగా వారి ఇంటికి ఉన్న తాళం ఎవరో గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి బీరువ లోని బంగారు నగలు దొంగలించుకొని పోయినారు. ఇట్టి దొంగతనం కసులో %జ×% జిన్నారం- వి. సుధీర్ కుమార్, %ూ×% గుమ్మడిదల- యం. మహేశ్వర్ రెడ్డి, మున్యా నాయక్ %ు.జ%, కిశోర్ %ు.జ%, కిషోర్ %ూ.జ% టీమ్ గా ఏర్పడి సుమారు వారం రోజులు 150 %జజ ుం% కెమెరాల ద్వారా ఇట్టి కేసు ను ఛేదించడం జరిగింది.

దొంగలించిన వ్యక్తి వివరాలు

హామీద్ సయ్యద్ ఏ అహ్మెద్ తండ్రి సయ్యద్ మహబూబ్, వయస్సు: 42 సం.లు, కులము: ముస్లిం, వృత్తి: కూలి, నివాసం: %ు. చీశీ%. 10-31, కాద్రి చమన్ రోడ్, ఛార్మినార్ హైదరాబాద్ %చీ/శీ జూశీఎ్ఘుఎఘ ఘఱుఘఅ, ఎవఫ్తఱఅఎ తీఘ్ఱఘ ఫ్రశీవశ్రీ, ఔఘతీఘఅస్త్రుఘశ్రీ,

మీాణఖూ ్రూజు=ూచీణ×:

%హమీద్ సయ్యద్ ఏ అహ్మెద్ పగటి పూట తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనం చేస్తాడు, ఇతని పై తెలంగాణ లోని పలు జిల్లాలో సుమారు 150 నుండి 200 దొంగతనాల కేసు లు కలవు.

పోలీసు వారికి దొరకాకుండా దొంగతనం చేసే సమయములో తాను వేసుకున్న బట్టలు తీసివేసి తన వెంట తెచ్చుకున్న వేరే బట్టలు వేసుకొని పోలీసు వారిని తప్పు తొవ్వ పట్టించడానికి ప్రయత్నం చేస్తాడు.

**పైన తెల్పిన నేరస్తుడి పైన జిల్లాల వారీగా నమోదైన నేరముల సంఖ్య**

1) హైదరాబాద్ కమిషనరేట్-56
2) సైబరాబాద్ కమిషనరేట్-22
3) రాచకొండ కమిషనరేట్-09
4) ఆదిలాబాద్ జిల్లా-10
5) సంగారెడ్డి జిల్లా-07
6) నిజామాబాద్ జిల్లా-05
7) వరంగల్ జిల్లా-02
8) సిద్దిపేట్ జిల్లా-01
9) మేదక్-01
10) కరీంనగర్-08




## అప్పులబాధతో యువకుడు ఆత్మహత్య

### పేట ఎస్ఐ శంకర్

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్ద శంకరంపేట్ లో జరిగింది. స్థానిక ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన జంగం చింటూ పటాన్ చేరు బీరంగూడలో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. బంధువుల పెళ్లి కానీ స్వగ్రామానికి వచ్చిన చింటూ ఆదివారం తిరుమలాపూర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ శంకర్ స్పష్టం చేశారు.






## విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించాలి:

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 11**

విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో క్రీడ పోటీలలో గెలిచిన విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఏకాగ్రతతో చదువులోను రాణించాలని అన్నారు. ఈ నెల 6, 7, 8 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన సంక్షేమ బాలికల క్రీడా పోటీలలో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలకు చెందిన 14-17 సంవత్సరాల వయసు గల విద్యార్థినులు ఓవరాల్ ఛాంపియన్షిప్, కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ లో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలు, ఉట్నూర్ లో నిర్వహించిన ఖో ఖో పోటీలలో పాల్గొని బంగారు పథకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, సమాజంలో మంచి గుర్తింపును సాధించుకోవాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగడంతో పాటు స్నేహభావం పెంపొంది, విద్యలో ఏకాగ్రతతో రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ క్రీడాధికారి మీనారెడ్డి, ఎ.సి.డబ్ల్యూ.ఓ. ఉద్ధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగు, శిక్షకులు విద్యాసాగర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నపురెడ్డిపల్లి శివాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని అన్నదానం.......

**అన్నపురెడ్డిపల్లి :నవంబర్ 11 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో రెండవ సోమవారం రోజున విశేషంగా ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంలో అభిషేకములు, గోత్రనామార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయంలో నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమాల అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమం భద్రాచల పట్టణ వాస్తవ్యులు కిరణ్ నవ్య దంపతులు అయ్యప్ప స్వాములకు మరియు సోమవారం భక్తులకు అందరికీ అన్నదానాన్ని ఏర్పాటు చేసి స్వామివారి సేవలో మహా ప్రసాదాన్ని భక్తులకు అందజేసి ఉన్నారు. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు సుదూర ప్రాంత భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించి ఉన్నారు. స్వామివారి సేవలో మేనేజర్ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అన్నపురెడ్డిపల్లి







# ఫోన్ ట్యాపింగ్‌లో కీలక పరిణామం

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు అధికారులే జైలుకు వెళ్లగా.. ఇప్పుడు నేతల వంతు వచ్చింది. తాజాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఈ కేసులో పోలీసు ఉన్నతాధికారులు సమన్లు జారీ చేశారు జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ నోటీసులు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అవడంతో రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తుతోంది. మొదటిసారిగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ కావడంతో..ఉత్కంఠ నెలకొంది. తదుపరి నోటీసులు అందుకునేది ఎవరా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రమేయం ఉన్నట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. తన ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేసి నిఘా ఉంచినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే.. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు జారీ చేయడంపై మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు అధికారులు.. ఇక నుంచి రాజకీయ నేతల వరుస వచ్చిందనే టాక్ నడుస్తోంది. ఎవరెవరికి ఈ కేసులో ప్రమేయం ఉందోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నట్లు పొలిటికల్ బాంబులు ఈ కేసులోనే పేలనున్నాయా? అనే చర్చ నడుస్తోంది.



# ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన

## వికారాబాద్ ఘటనపై కెటిఆర్ ట్వీట్

**న్యూఢిల్లీ,నవంబర్11తెలుగు వెలుగు:**



వికారాబాద్ జిల్లాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై రైతులు, మహిళలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన.. ఏడాదిలోనే ఎదురీదుతున్న పాలన అని పేర్కొన్నారు. ఆంక్షలు పెట్టి.. ప్రజాకాంక్షలను తొక్కేస్తామంటే తెలంగాణ నేల ఊరుకోదు.. తిరగబడుతుంది.. తరిమికొడుతుంది.. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు.ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పినోళ్లు.. సెక్యూరిటీ లేకుండా నీ సొంత జిల్లా దుద్యాల మండలంకు వచ్చే దమ్ముందా? అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మీ మోసాలకు అధికారులను ఎందుకు బలిపశువులు చేస్తారు? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ..జై జై తెలంగాణ!! అని కేటీఆర్ తన ట్వీట్ చివర్లో రాసుకొచ్చారు.

# 14 న ఎల్.బీ స్టేడియంలో ప్రజా విజయోత్సవాల ప్రారంభోత్సవం

## 14 వేల మంది పాఠశాల విద్యార్థులచే సమావేశం

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల ఈ నెల 14 వ తేదీన ఎల్.బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఈ సంవత్సర కాలంలో విద్యార్థుల కోసం చేసిన గణనీయమైన మార్పులు, డైట్ చార్జీల పెంపు, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటి గ్రేటడ్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలకు ఉచిత కరెంట్, తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఎల్.బీ స్టేడియంలో 14 వ తేదీన నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సాయంత్రం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, బుర్రా వెంకటేశం, కార్యదర్శి శరత్ తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈనెల 14 తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఉత్సవాలలో మొదటి రోజైన 14 న ప్రభుత్వ, గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థుల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ఓనీటి ఒబబిపశి సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఈ సంవత్సర కాలంలో విద్యా శాఖలో వచ్చిన గణనీయ మార్పులు, అభివృద్ధిపై ఏ.వీ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. శాఖ పై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లా నుండి విద్యార్థులు హాజరవుతారని అన్నారు. ఎల్.బీ స్టేడియంలో మధ్యాహ్నం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎండా, వానలకు విద్యార్థులు ఇబ్బంది పడకుండ షామియానాలు, నిరంతర విద్యుత్ సరఫరా, హాజరయ్యే విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదిక నిర్మాణం తదితర ఏర్పాట్లను చేపట్టాలని పేర్కొన్నారు.



# అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న పాలకులు

## ధాన్యం పండించినా కొనుగోళ్లు అంతంతమాత్రమే

## ఏటా చిత్తవుతున్న వరి, పత్తి, సోయా రైతులు

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు**



ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే. వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్‌గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్లలో సన్నరకం వడ్లు క్వింటా రూ.2500 నుండి రూ.2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్‌గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ.2100 నుండి రూ.2200 రూపాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు. కానీ మిల్లర్లు అంతా ఒక్కటై అసలు కొనుగోళ్ళే నిలిపివేశారు. దీంతో వందల ట్రాక్టర్లు మిల్లుల ముందు బారులు తీరాయి. మిర్యాలగూడ మిల్లుల వద్ద ట్రాక్టర్లను రోడ్లపై పెట్టి ధర్నా చేశారు. నార్కట్‌పల్లి టు అద్దంకి.. మిర్యాలగూడ టు హుజూర్‌నగర్ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించడంతో పాటు మద్దతు ధర పెట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకొని రైతన్నలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం మిల్లుల్లో ధా న్యం కొనుగోలు ప్రారంభించడంతోధర్నాను విరమించారు. నిజానికి ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పక్కాగా ధాన్యం కొనుగోళ్లు సాగడం లేదు. తేమ శాతం 17లోపు ఉండాలనే నిబంధన పెట్టింది. సన్నధాన్యం కోసింది కోసినట్లుగానే పచ్చివడ్లు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనుగోలు చేయడంలేదు. దీంతో అన్నదాతలు కొంతరేటు తక్కువైనా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు ఏఒక్క సెంటర్‌లో కూడా సన్నధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు. కానీ అధికారులు ట్రక్‌షీట్లు మాయచేసి కొనుగోలు చేసినట్లుగా బోనస్ కొట్టేసే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇకమరోవైపు పత్తి రైతులదీ ఇదే దారి. మద్దతు ధరలు దక్కడం లేదు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు.ఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లుల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి నష్టం రావొద్దనే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

## కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

## అధికారులను సూచించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 11 తెలుగు వెలుగు**



ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాఓలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి.ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

# టాటా గ్రూపులో విస్తారా విలీనం

## ఇక అంతరధానం కానున్న బ్రాండ్

**ముంబై,నవంబర్11తెలుగు వెలుగు:**




గడిచిన 10 ఏళ్లుగా సేవలందించిన విస్తారా బ్రాండ్ కనుమరుగు కానుంది. ప్రముఖ విమానయాన సంస్థ విస్తారా కథ మరికొన్ని ఇక ముగియనుంది. టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియాలో విలీనం అవుతుండడమే దీనికి కారణం. నవంబర్ 12 నుంచి ఈ విలీనం అమల్లోకి రానుంది. సోమవారం రాత్రి ఒక దేశీయ, ఒక అంతర్జాతీయ విమాన సర్వీసు ప్రయాణంతో విస్తారా ప్రయాణం ఆగిపోనుంది. విస్తారాకు చెందిన యూకే 986 విమానం ముంబయి నుంచి దిల్లీకి సోమవారం రాత్రి 10.50 గంటలకు బయల్దేరనుంది. దీంతోపాటు దిల్లీ నుంచి సింగపూర్‌కు వెళ్లాల్సిన యూకే 115 విమానం రాత్రి 11.45 గంటలకు బయల్దేరనుంది. మంగళవారం నుంచి విమాన కోడ్ 'యూకే' తెరమరుగై.. ఆ స్థానంలో ఏఐ2చీచీచీచీ పేరుతో కొత్త కోడ్ రానుంది. ఇంకో ఆసక్తికర విషయమేమిటంటే.. 2015 జనవరి 9న ప్రారంభమైన విస్తారా తన విమానం సర్వీసును దిల్లీ- ముంబయి మధ్యే నడవడం గమనార్హం.టాటా గ్రూప్ (51శాతం), సింగపూర్ ఎయిర్‌లైన్స్ (49శాతం) సంయుక్త సంస్థే విస్తారా. 2015 దీని కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు ఈ సంస్థ టాటా గ్రూపునకే చెందిన ఎయిరిండియాతో విలీనం కానుంది. అనంతరం సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంస్థకు 25.1 శాతం వాటా ఉండబోతోంది. ఎయిరిండియాలో విస్తారా విలీనం తరవాత మరో రూ.3,195 కోట్లను సింగపూర్ ఎయిర్‌లైన్స్ పెట్టుబడిగా పెట్టనుంది. ఇప్పటికే టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్ అక్టోబర్‌లో విలీనం అయ్యింది. కొద్ది రోజుల వ్యవధిలోనే రెండో మరో విలీనం చోటుచేసుకోవడం గమనార్హం. గతంలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఎయిరిండియాతో విలీనం అయ్యింది. ఎయిర్ సహారా.. జెట్ ఎయిర్‌వేస్‌లో కలిసిపోయింది. ఎయిర్ డెక్కన్ కూడా కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్‌లో భాగమైంది.

# ఇ- కార్ రేసింగ్ భయంలో కెటిఆర్

## రక్షణ కోసం ఢిల్లీకి పరుగెత్తాడు

## కెటిఆర్ పై మంత్రి పొన్నం విమర్శలు

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌లో కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతి కోరామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం ఎవర్నీ జైల్లో పెడతాం అనడం లేదన్నారు. ఈ కేసు రాగానే.. తన రక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని మంత్రి అన్నారు. అలా ప్రజల దృష్టిని మరలిస్తున్నారని మండిపడ్డారు. తనపై వస్తున్న ఆరోపణలు, కేసుల నుంచి తప్పించు కునేందుకే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిల్లీ టూర్‌కి వెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు.ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.' కేంద్ర సహాయం కోసం కలిసి దిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు మాత్రం కేటీఆర్ దిల్లీకి పరుగెడుతున్నారు. దిల్లీకి వెళ్లి 'అమృత్' పథకంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ చెబుతున్నారు. అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించు కునేందుకే దిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహకరించండి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతాం. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తాం. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే తెలంగాణ రవాణాశాఖ లోగోను విడుదల చేస్తాం అని పొన్నం వెల్లడించారు.



# సమన్వయంతో పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలి

**గ్రూప్-111 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు**

**అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి**

**అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్, నవంబర్ 11:(తెలుగు వెలుగు ప్రతినిధి),**




అధికారులందరూ సమన్వయంతో గ్రూప్-111 పరీక్షను విజయవంతంగా పూర్తి చేసేలా చూడాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.

ఈ నెల 17,18 వ తేదీన నిర్వహించే గ్రూప్-111 పరీక్షపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, తో కలిసిఅదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17,18 వ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకు , మధ్యాహ్నం 03.00 గంటల నుండి సాయంత్రం-5-30 కొనసాగే గ్రూప్-111 పరీక్షకు జిల్లాలో 5867 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ -06, రూట్ ఆఫీసర్స్ -06, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ -19, విధులు నిర్వహిస్తారని తెలిపారు.కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ -111 పరీక్షను జిల్లాలో పగడ్బందీగా నిర్వహించడానికి పోలీస్ నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07

సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు



చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సెంటర్ కు( 05) మంది పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అందరి సమన్వయంతో పటిష్ట భద్రత నడుమ పరీక్షలు విజయవంతంగా కొనసాగడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆర్సీఓ నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో

జై చంద్రారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

**అభ్యర్థులకు సూచనలు**

పరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదు.

**బయోమెట్రిక్ తప్పనిసరి**

పరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదు. అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు.అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు అని వివరించారు.

# సమగ్ర ఇంటి సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

సోమవారం పెద్దశంకరంపేట్ మండల కేంద్రంలో కుటుంబ సమాచార సేకరణ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు జరుగుతున్న సర్వేలో ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాఎంట్రీ పగడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేమెటీరియల్ పటిష్ఠ భద్రతకై ట్రంక్ పెట్టెల్లో భద్రపరచాలనిఆదేశించారు. డేటాఎంట్రీ నమోదు చాలా సీక్రెట్ గా జరగాలని, నమోదుచేసేసమయంలో ఇతరులను అనుమతించొద్దని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సర్వే టైం బాండ్ ప్రోగ్రామని వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమగ్రాభివృద్ధికి తొలి మెట్టు అని, దీని ద్వారా అరులైన ప్రజలకు ఏది అవసరమో, ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రణాళికలు రూపకల్పన జరుగుతుందని అన్నారు. ప్రణాళికలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లాలో కుటుంబాలవారీగాప్రజల ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా సేకరించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎంతో ఆలోచన చేసి ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లా తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈసర్వే ఉపయోగపడుతుందని ఆయనపేర్కొన్నారు. గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో ముమ్మరంగా సర్వేజరుగుతున్నట్లు తెలిపా రు. సర్వే నిర్వహణ తీరును సూపర్వైజర్లు,మండలనోల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు పది ఇళ్లను సర్వే చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఎన్యుమరేటరుకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సర్వే కిట్లు అందించామని బుక్ లెట్ లో ఇచ్చిన కోడ్స్ నమోదులో ఎలాంటిపొరపాట్లుకుతావులేకుండా పకడ్బందీగా వ్రాయాలని సూచించారు. రోజువారీగా జరిగిన సర్వే వివరాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్ లైన్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతిమండలానికిఅవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను నియమించామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన వివరాలను ఇతరులెవరికీ ఇవ్వమని, ఆధారాలు చూపించాలని, ఎన్యుమరేటర్లు ప్రజలు పట్ల భాద్యతగా వ్యవహరిస్తారని ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారమందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాములు, సంబంధిత అధికారులు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడి చేసిన ఆసుపత్రి యాజమాన్యం పై కేసును నమోదు చెయ్యాలి:

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**



సూరారం పరిధి లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం నాడు మీడియా జర్నలిస్టుల పై మల్లారెడ్డి ఆసుపత్రి సిబ్బంది మరియు బౌన్సర్లు దాడి చెయ్యడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా కండిస్తుందని,అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని కావున అరెస్టు చేసి జైలుకు పంపాలని నేడు మీడియా మిత్రులతో పాటు పెటబషీర్బాగ్ డీసీపీ ని కలిసి సిపిఐ అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది.ఆసుపత్రిలు,కళాశాలలు,పాఠశాలు రక్షణ పేరిట రోగులు,తల్లితండ్రులు భయపడేలా వాటి ఆవరణలో బౌన్సర్లను పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,ఏదైనా జరిగితే స్థానిక పోలీసు వారికి చెప్పాల్సింది పోయి వారే చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని కాబట్టి ఇలాంటి వారిని,వారి యాజమాన్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని,రెండు ముడు రోజులు పోలీస్ స్టేషన్ లో ఉండటం వల్ల ఎలాంటి భయం ఉండట్లేదని కావున వెంటనే అరెస్టు చెయ్యాలని అన్నారు.అలాగే స్వయంగా డాక్టర్లే వారి నిర్లక్ష్యం వల్ల మహిళా మరణించిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఆ యాజమాన్యం,ఆసుపత్రి పై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫిసర్ నిర్లక్ష్యం దారుణమని వెంటనే ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాల్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

**జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్. మహేందర్**

**మెదక్, నవంబర్ 11:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్. మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.




## ప్రతి పేదవారు ఉన్నత విద్యను అభ్యసించాలని భావించి,దానికి అనుగుణంగా విద్యా సంస్థలను ఏర్పాటు చేసిన

**భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్**

**అని అదనపు కలెక్టర్ మెంచు నగేష్**

**మెదక్, నవంబర్ 11:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతిని పురస్కరించుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మైనారిటీ పెద్దలతో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి మౌలానా ఆబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సాహిత్యం, విద్యా వికాసాలకొరకు చిరస్మరణీయ కృషి చేసిన వ్యక్తిగా, చరిత్రపుటలకెక్కిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని కొనియాడారు. ఆ దేశభక్తుని జయంతి సందర్భంగా విద్యారంగంలో శాస్త్ర, సాంకేతిక, స్త్రీ విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని చెప్పారు.స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, పండితుడు మరియు కవిగా ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 1992లో మరణానంతరం అతనికి భారతరత్న పురస్కారం లభించింది అన్నారు.హిందూ-ముస్లిం ఐక్యత కోసం పోరాడిన అతను స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేశాడు అని వివరించారు. జాతీయ విద్య దినోత్సవం శుభాకాంక్షలు “విద్య నేర్చుకో విలువ పెంచుకో ఈ ప్రపంచాన్నే మార్చగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జమ్లా నాయక్ ఏవో యూనిస్, , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, ఇంటర్మీడియట్ అధికారి జి మాధవి, గిరిజన సంక్షేమ అధికారి,సంబంధిత ఇతర శాఖల అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## కూకట్పల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాదేవి, రమ్యల పుట్టినరోజు వేడుకలు...

**ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన**

**డాక్టర్ సత్యం శ్రీరంగం**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా సెక్రటరీ రమ్యల జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో ఆయన నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్వేజ్, పవన్, మహమ్మద్ నజీర్, అక్బర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు స్వరూప గౌడ్ మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, కృష్ణవేణి, రేణుక, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద నగర్ డివిజన్లో సివరేజ్ లైన్స్ మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడండి...

**మాధవరం రోజా దేవి రంగారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో నెలకొని ఉన్న సమస్యల గురించి వాటర్ వర్క్స్ బోర్డు జనరల్ మేనేజర్ హెచ్ ఎండబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి ప్రభాకర్ నీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్లో సివరేజ్ లైన్స్ ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్ లో నుండి కూకట్పల్లి స్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు, వివేకానంద నగర్ కాలనీలో, రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వివి నగర్ కాలనీ అపార్ట్మెంట్స్ లలో తరచుగా మురుగునీరు రోడ్డు మీద పొంగి ప్రవహిస్తుంది కావున వీలైనంత తొందరలో లైన్స్ చేంజ్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు భావితరాల మేధావులుగా ఎదగాలి:

## మండల విద్యాధికారి జెమిని..

తెలుగు వెలుగు ప్రతినిధి

విద్యార్థులు విద్యతో పాటు ఎంచుకున్న రంగాలలో మంచి ప్రతిభను కనబరిస్తే భావితరాల మేధావులుగా ఎదుగుతారని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని సూచించారు.ఈ మేరకు సోమవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ పరిధి,ప్రకాశం పంతులు నగర్ లోని ఎ.ఎం.ఎస్.పాఠశాలలో కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని పదిహేను పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వ,చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ఖ్యాతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు."ఆధునిక సమాజంలో సామాజిక మాధ్యమాల పాత్ర" అనే అంశం పైన వ్యాసరచన పోటీలో ప్రధమ బహుమతి యు.సాత్విక (నాగార్జున హై స్కూల్),రెండో బహుమతి స్వాతి (శ్రీ సాయి స్కూల్), మూడో బహుమతి మశ్రఫా(ఎ.ఎం.ఎస్.స్కూల్ )విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అదేవిధంగా

చిత్రలేఖనం.. అంశంపై..

"వ్యర్థల నిర్వహణ"

మొదటి బహుమతి :జె. శ్రీనాథ్(శ్రీ సాయి స్కూల్ )

ద్వితీయ బహుమతి :ఏం.నిహారిక (సాధన స్కూల్ ),

తృతీయ బహుమతి :నిషాద్ జబిన్(ఎ.ఏం.ఎస్ స్కూల్ )

వక్తృత్వ : అంశం పై :

"యువతలో డ్రగ్స్ ప్రభావం"

మొదటి బహుమతి : శీలా(నాగార్జున హై స్కూల్ ),

ద్వితీయ బహుమతి :ప్రియా సోని (సాధన ప్రతిభ స్కూల్ ),

తృతీయ బహుమతి :సుమయ్య ఫాతిమా (ఎ.ఏం.ఎస్ స్కూల్ ).కైవసం చేసుకొని అదరహో అనిపించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి జెమిని మాట్లాడుతూ విద్యార్థులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే విద్యార్థులు ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతారని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఉన్నత శిఖరాలదిహించాలన్నారు. అనంతరం విద్యార్థులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకులు తుటే విజయ్ కుమార్,సామాజిక వేత్త మధుబాబు చికిలే,ఎ.ఏం.ఎస్ స్కూల్ కరెస్పాండంట్ సయ్యద్ ఇమ్రాన్,సయ్యద్ సాజిత్,అక్బర్ ఖాన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజావాణి దరఖాస్తుదారులతో అధికారుల దురుసుతనం, ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం కానీ సమస్యలు..

## సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రాంతం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చి ఒకటి రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వికలాంగుల వృద్ధాప్య వితంతు పెన్షన్ల గురించి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో మాట్లాడితే దురుసుగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఏ పెన్షన్ మంజూరు కాలేదని పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లాలని అన్నారు.గతంలో రోడ్ల కబ్జాల మీద ఇచ్చినటువంటి దరఖాస్తుల గురించి మాట్లాడితే ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు తీసుకొని వచ్చి మాట్లాడండి అని సమాధానం చెబుతూ,ఇక ఇక్కడి నుండి వెళ్లాలని,సిబ్బందితో వీళ్ళని బయటికి పంపించండి అని చెప్పడం జరిగిందని అన్నారు.గతంలో పనిచేసిన అధికారులు ఏదైనా సమస్య మీద వెళితే కచ్చితంగా సమాధానం చెప్పి సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేసే వాళ్ళని,ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు గట్టిగా మాట్లాడితే పోలీసు వాళ్ళను పిలుస్తాం,కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు.సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు సమస్యల మీద వెళితే సమాధానం చెప్పేది కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.షాపూర్ నగర్ ప్రాంతంలో ఇంటి టాక్సీల విషయంలో అవకతవకులు జరుగుతున్నాయని 60 గజాలు స్థలం ఒకే స్లాబ్ ఉన్న వాళ్లకు వేళల్లో టాక్స్ నోటీసులు వస్తున్నాయని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం టాక్సీలు చెల్లిస్తున్న ఏరియర్స్ పేరుతోటి నోటీసులు పంపిస్తు కట్టాలని అంటున్నారని,దీని మీద విచారణ చేసి న్యాయం చేయాలని అన్నారు.ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య,రావుల స్వాతి,కృష్ణ,యాదవ రెడ్డి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..




# రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

తెలుగు వెలుగు ప్రతినిధి

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. శేర్లింగంపల్లి వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రావు కార్తీక్ రావు ఆదివారం కెసిఆర్ ని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేదని ఎవరు అధైర్యపడవద్దని తర్వాత వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంతా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలతో మమేకమై ఉండాలని టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ సూచించారని రావు కార్తీక్ రావు తెలిపారు.



# మున్నూరు కాపు సంఘం నాయకులు తూము శ్యాంసుందర్రావు పరామర్శించిన

## జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

తెలుగు వెలుగు ప్రతినిధి

మున్నూరు కాపు నాయకులు తూము శ్యామసుందర్ భార్య తూము వనిత ఇటీవల స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సోమవారం మూసాపేటలోని శ్యామసుందర్ ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తమ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, కూకట్‌పల్లి కాపు సంఘం ప్రెసిడెంట్ భరత్ కుమార్ మరియు కూకట్‌పల్లి కాపు సంఘం ట్రెజరర్ పున్నారావు, కూకట్‌పల్లి మున్నూరు కాపు కోఆర్డినేటర్ నరసింగరావు, జనసేన నాయకులు పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శక్తి వంచనతో అహర్నిశలు కృషి చేస్తా...

## మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి శక్తి వంచనతో ఆదర్శమైన బస్తీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని బస్తీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సోమవారం బస్తీలోని బి..బ్లాక్ 13, 21 తో పాటుగా సి..బ్లాక్ 15 లలో ప్రారంభించిన సిసి రోడ్ నిర్మాణ పనులను బస్తి నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా అభివృద్ధిలను పూర్తి చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. అదే విధంగా సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టే సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు బస్తీ ప్రజల సహకరించాలని చంద్రారెడ్డి సూచించారు. బస్తీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మౌలిక వనరులను ఏర్పాటు చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు బస్తీ ప్రజల తరపున చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్. భగవంతు రెడ్డి, నరసింహులు ముదిరాజ్, ధర్మారావు, తాటి కిరణ్ , చంద్రయ్య, శేఖర్ రెడ్డి, రాజయ్య, వి. యాదవ రెడ్డి , మల్లేష్ మేస్త్రి, వనం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్.యాదగిరి జైపాల్ రెడ్డి జి వసంత రెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ కు అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి....

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలుగు వెలుగు ప్రతినిధి

అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారనీ తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలి పెట్టదనీ ఎవరికైనా శిక్షతప్పదనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.గాంధీ భవన్ లో ఫార్ములా ఈ కారు రేస్ లకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పు జరగలేదని, తప్పు జరిగితే జైలుకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో తనను జైల్లో పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని కేటీఆర్ అన్నారు. అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారని, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. కార్ల రేసింగ్ పై అనేక విమర్శలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినట్లు చేసినా బిఆర్ఎస్ కు సిగ్గు రాలేదని, బిఆర్ఎస్ పాలనలో సామాన్యులు మంత్రులను కలిసే పరిస్థితి ఉండేది కాదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులతో సహా స్వయంగా ముఖ్యమంత్రితో కూడా ప్రజలకు కలిసే అవకాశం ఉందని అన్నారు. పదకొండు నెలలు అధికారంలో లేకపోతే కేటీఆర్, హరీష్ రావ్ లు తట్టుకోలేక నిస్సహాయ స్థితిలో మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్ కి ఇన్ని లక్షల కోట్ల సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలంగాణ ప్రజలకి తెలుసనీ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.



# కాంగ్రెస్ తోనే దేశ భవిష్యత్తు సాధ్యం

## ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కాంగ్రెస్ తోనే దేశ భవిష్యత్తు సాధ్యమని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసించే ప్రభుత్వం కట్టబెట్టారని ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు.సమగ్ర కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్యుమరేటర్లతో కలిసి కరపత్రాలను అందజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల సర్వే తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు పునాది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన వలన తెలంగాణ ప్రజల భవిష్యత్తు మారుతుందని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కులగణన నిర్వహిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు.ప్రజలందరూ స్వచ్ఛందంగా కులగణకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు బి.సంజీవరావు,అంగన్వాడి టీచర్ ఉమా,ఆర్.పి.సత్యలక్ష్మి కాంగ్రెస్ నాయకులు మహేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు..



# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కే పి హెచ్ బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కే పి హెచ్ బి ఫేజ్-3 రమ్య గ్రౌండ్ తెదేపా దిమ్మె వద్ద మూడవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీవాసులు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు 3 వ రోజున 100/-రూ రుసుము చెల్లించి అత్యధికంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు. అలాగే మంగళవారం కే పి హెచ్ బి ఫేజ్-6 విజేత సూపర్ మార్కెట్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ తెదేపా సీనియర్ నాయకులు షేక్ సత్తార్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ళ ఉమ, కిషోర్ కేతినేని, సాంబశివరావు, రేఖ తదితరులు పాల్గొన్నారు.



# భట్రాజు కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి:

## సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు..

తెలుగు వెలుగు ప్రతినిధి

భట్రాజు కులస్తులు చదువుతోపాటు,అన్ని రంగాలలో రాణించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు.ఈ మేరకు నగరంలోని తుర్కయంజాల్ పరిధి ఇంజమూర్ లోని భట్రాజు రాష్ట్ర సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తోపాటు,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు రాష్ట్ర,పలు జిల్లాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలోనే తమ భట్రాజు సంఘం ఎంతో గొప్పగా రాణిస్తుందన్నారు.పండితులుగా ఎంతో మందికి దిశానిర్దేశం చేస్తూ భట్టు దీవేన బ్రహ్మ దీవన అని భావిస్తూ సమాజంలో ఎంతో ఖ్యాతిగాంచిన కులంగా చరిత్ర ఉందన్నారు.సాంస్కృతిక కార్యదర్శి సరికొండ నరసరాజు మాట్లాడుతూ భట్రాజులు అంటేనే కళకు ప్రతిరూపాలని ఆ రోజుల్లో ప్రబంధక ఆస్తాన కవులుగా,పురోహితులుగా,పేరు పొంది వీధి నాటకాలు,భాగోతాలు,బుర్రకథలు,హరికథలు ఎన్నో సాంస్కృతిక కళలు నేర్పించేవారన్నారు.నటనకే నాట్యం నేర్పేవారు భట్రాజులని తెలిపారు.ఈ సాంకేతిక యుగములో సాంస్కృతిక కార్యక్రమాలను రాబోవు తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో,రాష్ట్రంలో ఈ ఉత్సవాలను ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి ఈ రంగస్థలికి భట్రాజ కుల బంధువులందరూ హాజరై చిన్నారులచే భరతనాట్యం,ఏక పాత్రాభినయం,నాటికలు, నృత్యం కార్యక్రమాలను ప్రదర్శించారు.ప్రస్తుతం అందరూ మరచిపోతున్న తరుణంలో కూరపాటి సంహిత్ రాజు ఏక పాత్రాభినయంతో గొప్ప ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యదర్శిలు సరికొండ నరసరాజు,ఈలపంటి శ్రీనివాస రాజు,మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,ఉపాధ్యక్షురాలు బొల్లేపల్లి గీత,రంగారెడ్డి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సరికొండ రుద్రాణి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి జగన్మోహన్ రాజు,లక్ష్మణ్ రాజు,బివి.పాండురంగ రాజు, పవనసుతరాజు,బొల్లెపల్లి గీత,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు..





## కూకట్పల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కార్తీక సోమవారం పురస్కరించుకుని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు కూకట్పల్లిలోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఈ కార్తీకమాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్య ఫలితం ఉంటుందని అన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘ నాయకులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,సామాజిక సేవ తత్పరులు,ఆర్యవైశ్య సంఘ ఆణిముత్యం అమరవాది లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా ఆదివారం నగరంలోని కర్మాన్ ఘట్ లోని ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నేతి రాములు గుప్తా,మేడ్చల్ జిల్లా మహాసభ కార్యనిర్వాహక అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా,కోశాధికారు బల్లి శ్రీధర్ గుప్తా,మేడ్చల్ జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా,మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్ గుప్తా,జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా లు పుష్పగుచ్చాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..



## పిల్లల్ని అభినందించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**


దేశ సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్న మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో 8వ స్టాండర్డ్,6వ స్టాండర్డ్ చదువుతున్న కూరపాటి సూర్య తేజ్ భట్,కూరపాటి ధరణి తేజ్ భట్ (అన్నా,చెల్లెలు) లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తన క్యాంప్ ఆఫీసులో ఘనంగా సన్మానించారు.సీఎం సహాయ నిధి కొరకు విరాళాలు సేకరిస్తున్న మన్నెగూడ హెవెన్స్ కార్నర్ కి చెందిన చిన్నారులను ఎంతగానో అభినందించారు.ఒక లక్ష నూట పదహారు వేల రూపాయలు సేకరించిన అనంతరం సీఎం కి నా సమక్షంలో అందజేస్తారని తెలిపారు.గతంలో కూడా ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని,ప్రతి పౌరుడు కూడా సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.పిల్లలు చేస్తున్న మంచి పనిని అభినందించి ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు కూరపాటి నరసింహారాజు,గీతా స్రవంతిలను ప్రత్యేకంగా అభినందించారు..



## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీశైల బ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారినీ కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లు ఇతర నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణారావు ఆలయ ప్రధాన ద్వారం వద్ద కార్తీక దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తూముకుంటా చైర్మెన్ రాజేశ్వర్రావు, తులసీరావు, గొట్టిముక్కల బాస్కర్ రావు, రవి రాజు, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే హరికెపూడి గాంధీ ఇంట్లో సమగ్ర సర్వే నిర్వహించిన అధికారులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఇంట్లో సోమవారం మున్సిపల్ అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వేలో కూకట్పల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, వెనిమరేటర్ ఆశా వర్కర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## మట్టికి ప్రాణం పోసే గొప్పవారు శాలివాహనులు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో నిర్వహించిన కుమ్మర (శాలివాహన) కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మట్టికి ప్రాణం పోస్తూ కుండలను తయారు చేయడమే కాదు,కధన రంగంలో తమ పరాక్రమాన్ని చాటిన వంశం శాలివాహన వంశం అని అన్నారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుమ్మర (శాలివాహన) సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,ఉపాధ్యక్షులు ఆర్.వీరేశం,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు రాజవరపు శివన్నారాయణ,అధ్యక్షులు బాపనపల్లి నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రాపోలు సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రాజవరపు శివప్రసాద్,కాశయ్య, కోశాధికారి పి.రాజు (శిల్పి), సంయుక్త కార్యదర్శి కె.రాధాకృష్ణ,శాలివాహన కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు..



## జగద్గిరిగుట్టలో ఘనంగా సదర్ ఉత్సవాలు: హాజరైన పలు రాజకీయ,ప్రతినిధులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కార్తీక మాసంలో దీపావళి అనంతరం జరుపుకునే సదర్ ఉత్సవాలు జగద్గిరిగుట్టలో ఆదివారం సాయంత్రం ఎంతో సందడిగా సాగాయి.అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జీకే.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం,అడిషనల్ ఎస్పీ.జి. శ్రీనివాస్,శేరిలింగంపల్లి కంటెస్ట్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్,బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద కిషోర్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,కో కన్వీనర్ శివాజీ రాజ,మాజీ తెలంగాణ ఎంపీపీ ఫోరమ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ,మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహరెడ్డి,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి,అఖిల భారత రాష్ట్ర యూత్ యువజన విభాగం అధ్యక్షులు యశ్వంత్ రాజ్ యాదవ్,కార్పొరేటర్ సుబ్బారావు,సినీ నటి కరాటే కళ్యాణి యాదవ్,కాంగ్రెస్ నాయకురాలు అంజలి యాదవ్,నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్,సయ్యద్ రషీద్,బిజెపి డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి,కంది శ్రీరాములు,సాయినాథ్ నేత,జగద్గిరిగుట్ట సి.ఐ.నర్సింహాలు ,జగద్గిరిగుట్ట వశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి తెరాల శ్రీనివాస్ గుప్తా,యాదవ సంఘ సభ్యులు సమ్మయ్య యాదవ్,సింహ యాదవ్,గండి రాజు యాదవ్,నాగరాజు యాదవ్,శ్రీనివాస్ యాదవ్ మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సదర్ కమిటీ సభ్యులు,కుల బాంధవులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..







## వనభోజనాలు మనలో ఐక్యతకు పెంపొందిస్తాయి: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వనభోజనాలు ఐక్యతకు పెంపొదిస్తాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాజులరామారం,షాపూర్ నగర్ డివిజన్ లో జరిగిన కార్తీక మాస వనసమారాధన మహోత్సవ వేడుకలు వీనస్ ఎన్క్లేవ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఆర్యవైశ్య కులస్తులకు ఎల్లప్పుడు తాను అండగా ఉంటానని తెలిపారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరికీ కలగాలని అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసా శ్రీనివాస్ గుప్తా,సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా,బచ్చు వంశీ గుప్తా,ఉపాధ్యక్షులు శేఖర్ గుప్తా,కార్య నిర్వాహక అధ్యక్షులు జగదీష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి సభ్యులు ఉప్పల నాగరాజు గుప్తా,ప్రసాద్ గుప్తా,వీవీఎస్ మూర్తి,చంద్రశేఖర్ గుప్తా,వేణుగోపాల గుప్తా,ప్రభాకర్ గుప్తా,రాధాకృష్ణ,హర్షణ్ గుప్తా,సంతోష్ గుప్తా తదితరులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



## సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందవనంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, అధికారులతో కలిసి సోమవారం సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించి, మొదటగా కార్పొరేటర్ తన వివరాలు నమోదు చేస్తూ దరఖాస్తు నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో భాగంగా ప్రతీ కుటుంబం నుండి సమగ్ర కుటుంబ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందనీ కాబట్టి ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్ లతో పాటు స్థిరాస్తి, భూమి, వాహనాల వివరాలు తీసుకున్న రుణాలు మొదలగు అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఇస్తారు కాబట్టి భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, ఫారూఖ్, ఖలీమ్, శివ, నరసింహులు, ఎఇ నిఖిల్, సి.ఒ ముస్తఫా, ఆర్.పి లు, ఎన్యుమరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



## అనునిత్యం ప్రజా సేవలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు.వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఇంఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు బస్తీలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు.పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే కి అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

## మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి..

**మేడ్చల్ జోన్ డీసీపీ కి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే నేతలు..**

**మల్లారెడ్డి వార్తలు బైకాట్ చేద్దాం..**

**టీయూడబ్ల్యూజే (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు.గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు.ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి ని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను,బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లారెడ్డి తన పలుకుబడిని ఉపయోగించి విద్య,వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు.తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు.మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ,విద్య,ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకాట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,శివాజీ, జనార్దన్ రెడ్డి,కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్,కార్యదర్శి సాయిబాబా,కోశాధికారి శేషారెడ్డి,నాయకులు రాజేందర్,కల్కి మూర్తి,శర్మ,శ్రీధర్,రాజు,ప్రవీణ్,సంతోష్,మాధవ రెడ్డి,బాధిత జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు..



## బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య

**బాసర, నవంబర్ 11తెలుగు వెలుగు**

నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన స్వాతి పీయూసీ సెకండియర్ చదువుతుంది. ఈ క్రమంలో తన హాస్టల్ గదిలోకి వెళ్లిన స్వాతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే స్వాతి ఎందుకు ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం ఇంకా తెలియరాలేదు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

**పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి**

**అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా : హరీశ్‌రావు**

**హైదరాబాద్, నవంబర్ 11 తెలుగు వెలుగు**



రాష్ట్రంలో పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేని స్థితి నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన పత్తి రైతులకు, కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలన్నారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని అడిగారు. తేమ శాతం సడలింపు, కొత్త నిబంధనల విషయమై ఢిల్లీకి వెళ్లి సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేసే తీరిక లేదా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి తేమ శాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై, ఒత్తిడి తేవాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అంటూ హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

**ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి**

**కెసిఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సెటైర్లు**

**ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత**

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు**




గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలో÷-పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు.

ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాలని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

## పెట్రోల్ వద్ద కారులో మంటలు

**బెంగళూరు, నవంబర్ 11 తెలుగు వెలుగు**

కర్ణాటక రాష్ట్రం మంగళూరులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ పెట్రోల్ బంక్ వద్ద కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. మంగళూరులోని లేడీహిల్ ప్రాంతంలో గల నారాయణ గురు సర్కిల్‌లో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో కారులో ముగ్గురు ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. వారంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పెట్రోల్ పంప్ సిబ్బంది.. బకెట్లతో నీళ్లు పోస్తూ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటల్లో కారు దగ్ధమవుతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ**

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టనున్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందులోభాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ పెద్దలతో ఆయన సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ఏఐసీసీ ముఖ్య నేతలకు సీఎం రేవంత్ వివరించనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం రేవంత్ మళ్లీ హస్తినకు పయనం కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ టూర్.. రాష్ట్ర పార్టీ నేతల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున బరిలో దిగేందుకు చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆయా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



## కులగణనకు 75 అంశాలు ఎందుకు

**అభాసు పాలవుతున్న ప్రభుత్వం**

**మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్11తెలుగు వెలుగు:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్‌లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.

## ప్రధాని మోడీతో కలిసి పనిచేయడం అదృష్టం

**ఏ విషయమైనా పూర్తి సమాచారంతో ఉంటారు**

**మోడీ గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**ముంబయి,నవంబర్11తెలుగు వెలుగు:**



ప్రధాని మోడీతో కలిసి పనిచేయడం అదృష్టమని ప్రధాని నరేంద్రమోదీ గురించి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన తమ 'డిమాండింగ్ బాస్' అని అన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధానితో జరిగే సమావేశాలు ఏవిధంగా ఉంటాయో వివరించారు. 'నిత్యం ప్రధాని మోదీతో మంత్రులకు సమావేశాలు జరుగుతుంటాయి. ఆయనతో సమావేశం అంటే చర్చించే విషయంపై కచ్చితమైన డేటాతో రావాల్సిందే. ఎందుకంటే, ఆ విషయంపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. ప్రతి అంశంపై క్షుణంగా చర్చిస్తారు. ఆయన నిజాయతీ గల వ్యక్తి. ప్రధాని మా డిమాండింగ్ బాస్. నిజంగా ఆయనతో కలిసి పనిచేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. 'ఉక్రెయిన్- రష్యా యుద్ధం వేళ భారతీయ విద్యార్థులను రక్షించేందుకు ఎంతో కృషి చేశారు. అక్కడ ఉన్నవారికి ఎలాంటి హాని కలగకుండా స్వదేశానికి తీసుకురావాలంటూ మమ్మల్ని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది దేశాధినేతలతో భారత్ సత్సంబంధాలు ఏర్పరుచుకుంది. ట్రంప్ సహా ఒబామా, జోబైడెన్‌ల హయాంలో అమెరికాతో స్నేహబంధం కొనసాగుతోంది. ఎంతమంది నేతలు మారినా ఆ దేశంతో బంధం స్థిరంగా ఉంది. అందుకు ప్రధాని మోదీనే కారణం' అని జైశంకర్ అన్నారు. మరోవైపు.. ముంబయిలో నిర్వహించిన ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న విదేశాంగ మంత్రి ప్రసంగించారు. భారత్- రష్యా పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ప్రతిపాదిత ఇండియా-యురేషియన్ ఎకనామిక్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్, పేమెంట్, రవాణా సవాళ్లు, బీమా, మార్కెట్ ప్రవేశాలు తదితర సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 66 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం.. 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల లక్ష్యానికి చేరుకోవాలన్నారు. అందుకు ఇరుదేశాల మధ్య సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ కూడా పాల్గొన్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690